# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేదీ : 29-01-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ–ఇస్రో చేపట్టిన 100వ అంతరిక్ష ప్రయోగం విజయవంతమైందని ఆ సంస్థ ఛైర్మన్ నారాయణన్ వెల్లడించారు.**

**2.** **దేశంలో నూతన సాంకేతికకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.**

**3.** **రాష్ట్రంలోని విద్యా సంస్థలలో త్వరలో ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' అమలు చేయనున్నామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు.**

**4.** **పట్టణ స్థానిక సంస్థలు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి పి.నారాయణ సూచించారు.**

**5.** **దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు.**

**===========================**

భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ–ఇస్రో చేపట్టిన 100వ అంతరిక్ష ప్రయోగం విజయవంతమైందని ఆ సంస్థ ఛైర్మన్ నారాయణన్ వెల్లడించారు. ప్రయోగం అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. జీఎస్ఎల్వీఎఫ్–15 రాకెట్ ఎన్వీఎస్ 02 ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలో ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. ఈ వందవ ప్రయోగం ఇస్రోకు ఒక మైలు రాయిగా నిలుస్తుందని తెలుపుతూ..

..వాయిస్.. 35 సెకన్లు

---------------------------

దేశంలో నూతన సాంకేతికకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. తిరుపతిలో ఆయన ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, ఇస్రో నిర్వహించిన జీఎస్ఎల్ వి. ఎఫ్–15 అంతరిక్ష ప్రయోగం విజయవంతం కావడం పట్ల భారతీయుడిగా గర్విస్తున్నానని చెప్పారు.

..వాయిస్...33 సెకన్లు

---------------------------

రాష్ట్రంలోని విద్యా సంస్థలలో త్వరలో ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' అమలు చేయనున్నామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గుంటూరు జిల్లా ఉండవల్లి లో పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై సంబంధిత అధికారులతో మంత్రి నిన్న సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నో బ్యాగ్ డే నిర్వహణకు సంబంధించి విద్యార్థులకు కార్యక్రమాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వాస్తవ సంఖ్యను నిర్ధారించేందుకు అపార్ ఐడీని అనుసంధానించే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. త్వరలో చేపట్టబోయే ఉపాధ్యాయ బదిలీ చట్టంపై ఉపాధ్యాయులు, సంఘాల నుంచి అభిప్రాయాలను సేకరించాలని లోకేష్ సూచించారు.

---------------------------

పట్టణ స్థానిక సంస్థలు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని మున్సిపల్ కమిషనర్లకు రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ సూచించారు. విజయవాడలో మున్సిపల్ కమిషనర్ల సంఘం డైరీని మంత్రి నిన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ స్థానిక సంస్థల నుంచి ప్రజలకు సేవలు అందేలా సులభతరం చేశామని, వాటిని సమర్ధవంతంగా అమలు చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. భవనాలు, లేఅవుట్ల అనుమతులు ఆయా నగరపాలక సంస్థలకు ఇస్తామని తెలిపారు.

---------------------------

అనంతపురం జిల్లాలో "20 సూత్రాల" అమలు తీరుపై చైర్మన్ లంక దినకర్ ఈరోజు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు. దీనిపై మరిన్ని వివరాలను అనంతపురం జిల్లా ఆకాశవాణి ప్రతినిధి ఎం. మనోహర్ ఫోన్ ఇన్ లైవ్ ద్వారా అందజేస్తారు.

..ఫోన్ ఇన్ లైవ్..

---------------------------

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో బేటీ పడావో పథకం ఆడపిల్లల లింగ నిష్పత్తిని పెంచడంతో పాటు, బాలికా విద్యను ప్రోత్సాహిస్తోందని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు బి. సురేష్ తెలిపారు. నెల్లూరులో నిన్న ఆయన మాట్లాడుతూ.. బేటీ బచావో బేటీ పడావో పథకం పదేళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు పట్టణంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. యాచక వృత్తిలో జీవిస్తున్న బాలికలను గుర్తించి, వారిని పాఠశాలలో చేర్చేలా చర్యలను తీసుకుంటున్నామని వివరించారు.

---------------------------

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 1వ తేదీన పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా సామాజిక పింఛన్ల పంపిణీతో పాటు సామూహిక గృహ ప్రవేశాల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు.

---------------------------

దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా

శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి నిన్న సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్టణంలో దివ్యాంగుల కోసం 2వందల కోట్ల రూపాయలతో 20 ఎకరాల్లో క్రీడా మైదానాన్ని నిర్మించనున్నామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల పింఛన్‌ను 3 వేల నుంచి ఒకేసారి 6 వేల రూపాయలకు పెంచినట్లు మంత్రి వివరించారు.

---------------------------

తుపానులు సంభవిచినపుడు విమానాశ్రయాల్లో తీసుకోవాల్సిన అత్యవసర సహాయక చర్యలపై విశాఖపట్నం విమానాశ్రయంలో ఈరోజు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు డైరెక్టర్ పురుషోత్తమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఏపీఎస్‌డిఆర్‌ఎఫ్, వైద్య, పోలీస్, అగ్నిమాపక విమానాశ్రయ సిబ్బంది బృందాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పురుషోత్తమ్ మాట్లాడుతూ,

వాయిస్...30 సెకన్లు

---------------------------

బాపట్ల జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలనీ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిన్న నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

వాయిస్ ...32 సెకన్లు

---------------------------

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై అధ్యయనానికి విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించింది. కమిషన్ అభ్యర్థన మేరకు ఈ నెల 26 నుంచి మార్చి 11వ తేదీ వరకు 45 రోజులపాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కొన్ని శాఖల్లో ఎస్సీ ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు వివరాల పరిశీలన ఇంకా కొనసాగుతున్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు తెలిపారు.

======================